TGTEL/26/A0372

మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 05 గురువారం, జనవరి 29, 2026 , పేజీలు - 6 వెల: 4/- manamahatinews.com

# విమాన ప్రమాదంలో మహారాష్ట్ర
# డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతి


**మహారాష్ట్ర :** విమాన ప్రమాదంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతిమహారాష్ట్ర రాజకీయాల్లో ఓ షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ అనంత రావు పవార్(జనవరి 28) పుణేలో చార్టర్డ్ విమానం కూలిపోవడంతో దుర్మరణం చెందారు. ఈ ఘటనలో ఆయనతోపాటు విమానంలో ఉన్న మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. ముంబై నుంచి బారామతి వెళ్తున్న ఈ ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉదయం 8:45 గంటల సమయంలో క్రాష్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అజిత్ పవార్ వయసు 66 సంవత్సరాలు.కుప్పకూలిన విమానంమహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తోన్న విమానం బారామతిలో ల్యాండ్ అయ్యే సమయంలో కుప్పకూలినట్టు తెలుస్తోంది. కూలిన వెంటనే విమానం నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అజిత్ పవార్.. బారామతిలో బహిరంగ సభకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. ఘటనాస్థలిలో



సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మొత్తం ఐదుగురు మృతికూలిపోయి అగ్నికి ఆహుతైన విమానంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తోపాటు, మరో ఇద్దరు సిబ్బంది (ఒక పీఎస్ఓ, ఒక సహాయకుడు) మరో ఇద్దరు (పైలట్, కో-పైలట్) మొత్తం ఐదుగురు ఈ చార్టర్ విమానంలో ఉన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, విమానంలో ఉన్న ఏ ఒక్కరూ ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడలేదని డీజీసీఏ (పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్) అధికారికంగా ప్రకటించింది.బలమైన నేత అజిత్ పవార్అజిత్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ- అజిత్ పవార్ వర్గం) అధ్యక్షులు. మహారాష్ట్రలో అత్యధిక కాలం ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు. 2024 డిసెంబరు 5 నుంచి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ఉన్న మహాయుతి ప్రభుత్వంలో ఏక్‌నాథ్ షిండేతో కలిసి డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్నారు.

# గద్దెపైకి సారలమ్మ లక్షలాదిగా
# తరలివస్తున్న భక్తజనం

**ములుగు, జనవరి 28:** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క - సారలమ్మ మహా జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు. నేటి జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. సాయంత్రం కన్నెపల్లి నుంచి సారలమ్మ అమ్మవారు మేడారం గద్దెపైకి రానున్నారు.



కన్నెపల్లిలోని సారలమ్మ మందిరంలో కోయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం భారీ భద్రత మధ్య సారలమ్మ గద్దెకు చేరుకుంటారు. గోవింద రాజు, పగిడిద్ద రాజులు కూడా గద్దెలకు చేరుకుంటారు.రేపు సమక్క రాక.అలాగే గురువారం(జనవరి 29) సాయంత్రం చిలకలగుట్ట నుంచి సమ్మక్క అమ్మవారు గద్దెపైకి వస్తారు. సమ్మక్క రాకతో జాతర పరిపూర్ణం కానుంది. మరుసటి రోజు అనగా శుక్రవారం(జనవరి 30) భక్తులు సమ్మక్క - సారలమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. చివరి రోజైన శనివారం(జనవరి 31) సాయంత్రం సమ్మక్క, సారలమ్మ, గోవింద రాజు, పగిడిద్ద రాజులు వన ప్రవేశం చేస్తారు. దీంతో జాతర పరిపూర్ణంగా ముగుస్తుంది.భక్తులతో మేడారం కిటకిట.మేడారం మహా జాతర తెలంగాణ సంస్కృతి, గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. మేడారంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి, వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్నారు భక్తులు. జనాల గుడారాలతో మేడారం కిటకిటలాడుతోంది. భక్తులు బెల్లం(బంగారం) సమర్పిస్తూ ఆచారాలు పాటిస్తున్నారు. మహాజాతరకు ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా. ప్రభుత్వం తాజాగా గద్దెలను పునర్నిర్మాణం చేసింది. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రవాణా, నీరు, వైద్యం, భద్రతా ఏర్పాట్లు చేశారు అధికారులు.

# సంగారెడ్డిలో కొత్త సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌కు
# మంత్రి పొంగులేటి శంకుస్థాపన

**సంగారెడ్డి, జనవరి 28:** సంగారెడ్డి జిల్లా పఠాన్‌చెరు మండలం కర్దనూరులో నూతనంగా నిర్మించనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి వివేక్ వెంకట స్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. భూమి సంబంధిత సమ స్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ధరణి వ్యవస్థను మార్చి.. భూ భారతి వ్యవస్థను తీసుకొచ్చామని.. సామాన్య ప్రజలకు ఒక చుట్టం లాంటిదిగా భూ భారతిని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ విభాగంలో కోట్లాది రూపాయలు ఫీజులు చెల్లించే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని వివరించారు.అంతేకాకుండా ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. పటా న్‌చెరు ప్రాంతంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కోసం 3 ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వా నికి అదనపు భారం పడకుండా సీఎస్?ఆర్ ఫండ్ ద్వారా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్లు చెప్పారు. నిర్మాణ పనులను రాజ్ పుష్ప సంస్థకు అప్పగించినట్లు వివరించారు. రాబోయే 6 నెలల్లో 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో అన్ని సౌకర్యాలతో ఈ భవనాన్ని నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు.పెద్దపల్లిలోనూ రాజ్ పుష్ప సంస్థ.. భవన నిర్మాణాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ భవనాల మెయిం టెనెన్స్ ను ఐదేళ్ల పాటు సంబంధిత సంస్థలకే అప్పగించినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 ఏజెన్సీలను ఎంపిక చేసి ఈ ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్తున్నట్లు వెల్లడించారు. ఇక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఫైవ్



స్టార్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. మ్యారేజ్ హాల్స్, చంటి పిల్లల కోసం ప్రత్యేక సౌకర్యాలు ఉండనున్నాయని చెప్పారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలు లేకుండా భూధార్ వ్యవస్థను తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. ఒకే ప్లాట్?ఫాం ద్వారా భూమి సరిహద్దులు, వివరాలు అందుబాటులో ఉండనున్నాయని అన్నారు. నిషేధిత భూముల విషయంలో అనేక వివాదాలు ఉన్నాయని, ఈ సమస్యల పరిష్కారానికి రెండు నెలల్లో కొత్త యాప్‌ను తీసుకువస్తున్నట్లు తెలిపారు. భూధార్ కార్డు.. భూమి సంబంధిత అన్ని సమస్యలకు సంపూర్ణ పరిష్కారం అని, దీని ద్వారా భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉండవని పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు నిర్మలా జగ్గారెడ్డి, ఫహీంలు పాల్గొన్నారు.

# టీఎస్ ఐసెట్
## నోటిఫికేషన్ షెడ్యూల్




**రామగిరి, జనవరి 28 :** రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కళాశాలల్లో ప్రవేశానికి నిర్వహించే 'టీఎస్ ఐసెట్-2026' షెడ్యూల్ విడుదలైంది. బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఉన్నత విద్యా మండలిలో జరిగిన సమావేశంలో షెడ్యూల్‌ను విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఈ పరీక్ష బాధ్యతలను ఉన్నత విద్యా మండలి నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీకి అప్పగించిం ది. టీఎస్ ఐసెట్ కన్వీనర్‌గా ఎంజీయూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్?మెంట్ సీనియర్ ప్రొఫెసర్, యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ అల్వాల రవి నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో మహాత్మాగాంధీ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, వివిధ యూనివర్సిటీల వీసీలు, వివిధ సెట్స్ కన్వీనర్లు పాల్గొన్నారు.

# ఏపీ కేబినెట్ భేటీ
## పలు కీలక అంశాలపై సీఎం చర్చ

**అమరావతి, జనవరి 28 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం ఏపీ సచివాలయంలో కేబినెట్ భేటీ కానుంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులు, అధికారులతో చర్చించనున్నారు. ఈ నేపథ్యంలో ఏపీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,



సంక్షేమ పథకాల అమలుపై దిశానిర్దేశం చేయనున్నారు. వెలగపూడిలోని సచివాలయానికి 10:15లకు సీఎం రానున్నారు. ఉదయం 10:30లకు కేబినెట్ భేటీలో పాల్గొననున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తేదీల ఖరారు, కొత్త పెట్టుబడులు, భూ కేటాయింపులపై సీఎం చర్చించనున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. సుమారు 35 అంశాలతో కూడిన ఈ అజెండాలో సంక్షేమం, మౌలిక సదుపాయాలు, యువతకు ప్రోత్సాహం వంటి అంశాలకు పెద్దపీట వేయనున్నారు.కేబినెట్ భేటీలో చర్చకు వచ్చే కీలక అంశాలు:ఈరోజు జరిగే మంత్రివర్గ సమావేశంలో ప్రధానంగా ఈ క్రింది అంశాలపై ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.బడ్జెట్ సమావేశాలు: త్వరలో జరగనున్న ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల షెడ్యూల్?ను కేబినెట్ ఖరారు చేసే అవకాశం ఉంది.భూ కేటాయింపులు: రాష్ట్రంలో కొత్తగా పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వివిధ సంస్థలకు భూములు కేటాయించే ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోదం తెలపనుంది.దావోస్ పర్యటన: తన దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి, పారిశ్రామికవేత్తల మధ్య కుదిరిన ఒప్పందాలపై చర్చకు అవకాశాలు ఉన్నాయి. ఏపీ పెట్టుబడుల అమలుపై మంత్రివర్గంతో సీఎం చర్చించే ఛాన్స్ ఉంది.

# అప్పుల సంఖ్య పెంచి కాంగ్రెస్
# ప్రభుత్వం తప్పుడు లెక్కలు



**హైదరాబాద్ :** ప్రజల గురించి పట్టించుకునే తీరిక, ఉద్దేశ్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని.. అందుకే ఇచ్చిన అన్నీ హామీలను తుంగలో తొక్కిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ కు ప్రజలు బుద్ధి చెప్పి మున్సిపల్ ఏన్నికల్లో ప్రజకు బీఆర్?ఎస్ వెంట నిలబడతారని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో గొప్ప విజయం సాధించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్?లో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తన అనుచరులతో కలిసి బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరగా, పార్టీ కండువా కప్పి కేటీఆర్ సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. రెండు సంవత్సరాల్లో అన్ని రంగాల్లో విఫలం అయిన కాంగ్రెస్ పార్టీ పరిపాలనకు వ్యతిరేకంగా అందరూ కలిసికట్టుగా పోరాడి అద్భుతమైన విజయం సాధించాలన్నారు. ఈ ఎన్నికల్లో అందరు కలిసి సమిష్టిగా ఎన్నికల్లో పోరాడాలని కేటీఆర్ కోరారు. కేవలం మున్సిపల్ ఎన్నికలు మాత్రమే కాకుండా రానున్న ప్రతి ఎన్నికల్లోనూ గులాబీ జెండాకు, కారు గుర్తుకు మద్దతు ఇచ్చి కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్, 12 ఏండ్లుగా దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎలాంటి అభివృద్ధి చేయకుండా టైంపాస్ చేస్తున్నాయని, అందుకే తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీల పట్ల తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడిందని కేటీఆర్ అన్నారు. తెలివిలేని వ్యక్తి రాష్ట్రాన్ని పాలిస్తున్నారని, రేవంత్ రెడ్డికి పరిపాలన చేతకావడం లేదని. అందుకే గత ప్రభుత్వంపై అడ్డగోలు విమర్శలు చేస్తూ పరిపాలనను వదిలిపెట్టారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి వాటి అమలును పూర్తిగా విస్మరిం చారని, ప్రశ్నిస్తే బెదిరింపులు, కేసులు, అబద్ధాలకు దిగుతున్నారని కేటీఆర్ ఆరోపించారు.

## విస్సన్నపేట నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ ఎం.అర్జున రాజు ను మర్యాదపూర్వకంగా కలిసిన



**సమాజం కోసం ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లే!**
**నిజమైన జర్నలిస్టులను గుర్తించాలి!**
**సామాజిక వేత - జర్నలిస్ట్ మెహర్ బాబా!**
**జై భీమ్ సేవాదళం(భారత్)**
**అధ్యక్షురాలు భ్రమరాంబ!**

**మన మహతి న్యూస్:జనవరి.29**
**విస్సన్నపేట ప్రతినిధి:భ్రమరాంబ**

విసన్నపేట సబ్ ఇన్స్పెక్టర్గా నూతన బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ ఎం.రాజు ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బుక్కేను అందించిన సామాజికవేత్త,జర్నలిస్ట్ మెహర్ బాబా,జై భీమ్ సేవాదళం(భారత్)మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు కే.భ్రమరాంబ ఈ సందర్భంగా మెహర్ బాబా నూతన బాధ్యతలు స్వీకరణ మీరు మండలంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టి చట్టపరమైన చర్యలు తీసుకొని చట్టాన్ని పరిరక్షించే విధానములో అన్ని విధాలుగా సామాజిక వేతగా జర్నలిస్టులుగా మా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.మండలంలో ప్రజల పక్షాన ప్రజా సమస్యలను ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకు వెళ్లవలసిన జర్నలిస్టులు ఈరోజు జర్నలిజాన్ని భ్రస్టు పట్టిస్తూ కేవలం వారి స్వలాభాల కోసమే పని చేస్తున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకొని జర్నలిజాన్ని కాపా డుతూ నిజమైన జర్నలిస్టులను గుర్తించాలని ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్, ఎం.రాజు ను కోరారు.

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో
# స్పీడు పెంచిన జనసేన

## - కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్ :** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు నగారా మోగింది. ఈ మేరకు షెడ్యూల్ ప్రకటించిన రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ). బుధవారం నుంచే (జనవరి 28) నుంచి నామినేషన్లు స్వీకరిస్తోంది. దీంతో అన్ని పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. ఈ క్రమంలో జనసేన పార్టీ కూడా రంగంలోకి దిగింది. ఈ మేరకు మున్సిపాలిటీలకు, మున్సిపల్ కార్పొరే షన్లకు కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసింది. ఇందులో జిల్లా, నియోజకవర్గాల స్థాయి నేతల ను సభ్యులుగా చేర్చింది.జనసేన మున్సిపల్ ఎన్నికల కో-ఆర్డినేషన్ కమిటీ జిల్లాల వారీగా కమిటీ సభ్యుల పేర్లు..

రంగారెడ్డి - శంకర్ గౌడ్
కరీంనగర్ - సాగర్ ఆర్కే నాయుడు
మెదక్ - రాధారాం రాజలింగం
మహబూబ్‌నగర్ - ముమ్మారెడ్డి ప్రేమకుమార్
వరంగల్ - మడి రెడ్డి దామోదర్ రెడ్డి
నల్గొండ - మేకల సతీష్ రెడ్డి
ఖమ్మం - మిరియాల రామకృష్ణ
నిజామాబాద్ - మాచ సుధాకర్
ఆదిలాబాద్ - మంథని సంపత్ కుమార్

నియోజకవర్గాల వారీగా కమిటీ సభ్యుల పేర్లు..
డోర్నకల్, మహబూబాబాద్, నర్సంపేట, ములుగు - దాసరి రవిష్‌పినపాక, యెల్లందు, భద్రాచలం - వేముల కార్తిక్




జనసేన తొలి నామినేషన్.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పెద్దపల్లిలో జనసేన పార్టీ తొలి నామినేషన్ వేసింది. పెద్దపల్లి 9వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న జనసేన పార్టీ అభ్యర్థి సుమ - యాదవ్ రాజు నామినేషన్ దాఖలు చేశారు. కాగా, తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ నాయకుడు, నటుడు సాగర్ ఆర్కే నాయుడు ఇటీవల ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటామని చెప్పారు. అంతేకాకుండా పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి సముచిత గుర్తింపు ఉంటుందని వెల్లడించారు.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్.తెలంగాణలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేశారు. జనవరి 28 నుంచి జనవరి 30 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 3న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు.

# కీసరలో భారీ భూకబ్జా భగ్నం: రూ. 40 కోట్ల విలువైన సర్కారు భూమి స్వాధీనం

## కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 8వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థినిగా కాంపెల్లి సంధ్య పటేల్ నామినేషన్ మన



**మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నామినేషన్ల పర్వం తొలిరోజే 8వ డివిజన్ నుంచి బిఆర్ఎస్ పార్టీ తరపున కాంపెల్లి సంధ్య పటేల్ నామినేషన్ దాఖలు చేశారు.బుధవారం తన భర్త బి.ఆర్.ఎస్.జిల్లా నాయకులు కాంపెల్లి కనకేష్ పటేల్ మరియు పార్టీ ముఖ్య శ్రేణులతో కలిసి ఆమె భారీ ర్యాలీగా తరలివచ్చారు.అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్.జిల్లా నాయకులు కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ పాల్వంచ కార్పొరేషన్ పరిధిలోని 25 డివిజన్లలో పార్టీ గెలుపు కోసం వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.8వ డివిజన్ బాధ్యతను తాను పర్యవేక్షిస్తున్నానని,ఇక్కడ ప్రజల మద్దతు సంపూర్ణంగా ఉందన్నారు.అభ్యర్థిని సంధ్యా పటేల్ గెలుపు ద్వారా డివిజన్?ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.అలాగే అభ్యర్థిని కాంపెల్లి సంధ్య పటేల్ మాట్లాడుతూ డివిజన్‌లోని ప్రతి గడపకూ చేరుకుని ప్రజా సమస్యలను తెలుసుకుంటున్నామని, ఎన్నికల తర్వాత మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయ కులు,మహిళా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంధ్యకు మద్దతు తెలిపారు.

## మంత్రి.వాకిటి శ్రీహరి సమక్షంలో.బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**ఆత్మకూరు మున్సిపాలిటీ 5.వ వార్డు కు చెందిన పలువురు బీ ఆర్ ఎస్ నాయకులు రాష్ట్ర క్రీడా, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఆత్మకూరు మార్కెట్ కమిటి చైర్మన్ రహమతుల్లా ఆధ్వర్యంలో దండు శ్రీనివాసులు, వెంకటేష్,సిద్దప్ప, రవి తదితరులకు మంత్రి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. వందల కోట్ల తో మక్తల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న మంత్రి కి అండగా నిలబడేందుకు తాము కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగిందని వారు తెలిపారు. ఎన్నికల్లో ఆత్మకూరు మునిసిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్,పట్టణ అధ్యక్షులు శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ముగిసిన రాజ్యశ్యామల మహాయాగం



**సంగారెడ్డి,జనవరి 28,మన మహతి న్యూస్:**సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల శ్రీ దత్తగిరి ఆశ్రమంలో నిర్వహించిన శ్రీ రాజ్యశ్యామల దేవి నవరాత్రి మహాయాగం బుధవారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా ముగిసింది.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వీరశైవ జిల్లా సమాజం అధ్యక్షులు ఇప్పపల్లి నరసింహులు, సమాజ సభ్యులు పాల్గొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.అలాగే ఈ మహాయాగానికి దత్తగిరి మహారాజ్ ఆశ్రమం పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్, మహా మండలి మండలేశ్వర్ డాక్టర్ సిద్ధగిరి మహారాజ్ హాజరై భక్తులకు ఆశీర్వచనాలు అందించారు.నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆశ్రమ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడగా, భజనలు, హోమాలు, ప్రత్యేక ఆరతులతో కార్యక్రమం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

## గద్దెల వద్ద ప్రత్యేక పూజలో సర్పంచ్ తాటి అనిత తిరుమలేష్ దంపతులు

**- అమ్మవారి దయ వల్ల గ్రామ ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలి**



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి**సమ్మక్క--సారలమ్మ జాతర నేపథ్యంలో లక్ష్మీదేవి పల్లి మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ తాటి అనిత--తిరుమలేష్ దంపతులు తమ స్వగృహంలో అమ్మవారికి పూజారులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని గద్దెల వద్దకు తీసుకువెళ్లి, సారలమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. జాతర సందర్భంగా గ్రామ ప్రజల శ్రేయస్సు, సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**- నాగారంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత**
**- రంగంలోకి దిగి ప్రహరీ గోడలను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు**
**- ఎంతటి వారైనా సరే.. కఠిన చర్యలు తప్పవు: తహసీల్దార్ యాదగిరి రెడ్డి హెచ్చరిక**







**మన మహతి న్యూస్ మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం జనవరి 28**
మేడ్చల్ జిల్లా కీసర రెవెన్యూ పరిధిలోని నాగారంలో భారీ భూకబ్జా ప్రయత్నాన్ని రెవెన్యూ అధికారులు చాకచక్యంగా అడ్డుకున్నారు. సర్వే నంబర్ 291లోని సుమారు రూ. 40 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు అక్రమార్కులు వేసిన ప్లాన్ తిప్పికొట్టారు. బుధవారం సదరు భూమిలో నిర్మించిన భారీ కాంపౌండ్ వాల్?తో పాటు ఇతర అక్రమ కట్టడాలను అధికారులు దగ్గరుండి మరీ కూల్చివేశారు. ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగంనాగారంలోని ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి, రాత్రికి రాత్రే భారీ ప్రహరీ గోడలు నిర్మిస్తున్నట్లు స్థానికుల నుంచి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు అందింది. ఈ విషయాన్ని అత్యంత సీరియస్?గా తీసుకున్న అధికారులు తక్షణమే స్పందించారు. బుధవారం ఉదయాన్నే క్షేత్రస్థాయికి చేరుకున్న రెవెన్యూ బృందం, జేసీబీలతో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసింది. కోట్ల రూపాయల విలువైన భూమి తిరిగి ప్రభుత్వ పరమవడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కబ్జాదారులు ఎంతటి వారైనా వదిలేది లేదుఈ సందర్భంగా మండల రెవెన్యూ అధికారి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను కాపాడటంలో ఎటువంటి రాజీ పడబోమని స్పష్టం చేశారు.౧ "కొందరు అక్రమార్కులు ప్రభుత్వ భూములపై కన్నేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. సర్వే నంబర్ 291లో జరిగిన ఆక్రమణలను పూర్తిగా తొలగించాం. ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించాలని చూస్తే వారు ఎంతటి వారైనా సరే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. కబ్జాదారులపై కేసులు నమోదు చేయడానికి కూడా వెనుకాడబోము." యాదగిరి రెడ్డి, తహసీల్దార్నిరంతర నిఘామండల పరిధిలోని విలువైన ప్రభుత్వ భూములపై నిరంతరం నిఘా ఉంచుతామని, ప్రజలు కూడా ఎక్కడైనా ఆక్రమణలు జరిగితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్?స్పెక్టర్లు, సర్వేయర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడుగా మారిన స్పెషల్ ఆఫీసర్ తాండ్ర మధుకర్

**- పదవ తరగతి త్రికోణమితి పాఠ్యాంశాన్ని బోధించారు**





**మన మహతి న్యూస్ పాల్వంచ**
స్థానిక పాల్వంచ మండలంలోని కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ను బుధవారం నాడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్పెషల్ ఆఫీసర్ తాండ్ర మధుకర్ సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు గణిత సబ్జెక్టులోని మెలుకువలను నేర్పారు. విద్యార్థులకు త్రికోణమితి పాఠ్యాంశాన్ని బోధించి విద్యార్థుల సంతృప్తి పరిచారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో సమిష్టి కృషితో 100% ఫలితాలకు కృషి చేయాలని అన్నారు. మరియు ఉపాధ్యాయులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. గిరిజన సంక్షేమ శాఖ ఉద్యోగ ఉపాధ్యాయులకు గతవారం క్రీడామైదానంలో నిర్వహించిన ఆటలు పోటీలను సమర్థవంతంగా నడిపినందుకుగాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్కరించారు. అదేవిధంగా జనవరి 26న గౌరవ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ ఐఎఎస్ ఐఏఎస్ చేతుల మీదుగా ఉత్తమ సేవలకు ప్రశంస పత్రం అందుకున్న ఆంగ్ల ఉపాధ్యాయులు బాలు నాయక్ ఒక మొక్కను బహుకరించి శాలువాతో సత్కరించి అంబేద్కర్ చిత్రపటాలను బహుకరించారు. సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. స్పెషల్ ఆఫీసర్ గా మీరు సూచించిన ప్రణాళికల ప్రకారం మరియు అందించిన సలహాలు పాటించి పదో తరగతిలో 100% ఫలితాలకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం విద్యార్థులకు పిల్లలను బహుమతిగా అందజేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ ఎస్ బాలు, బాల సుబ్రహ్మణ్యం,స్వరూప రాణి, శంకర్, పద్మావతమ్మ, భగవాన్ దాస్, రాంధాన్, కృష్ణ, సుక్య,అంజయ్య,రవి, శశిగ్నత, వెంకన్న పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తో కలిసి సాధారణ ఎన్నికల పరిశీలకులు కొర్ర లక్ష్మి ఆలియాబాదు మున్సిపాలిటిలోని పోలింగ్ బూతులను పరిశీలించి కావలసిన మౌలిక సదుపాయాలను, రేలింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.







**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మన మహతి న్యూస్ జనవరి 28 ప్రతినిధి:**
మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఆలియాబాదు, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నందున ఎన్నికల సాధారణ పరిశీలకులుగా కొర్ర లక్ష్మి ఐఎఎస్, వ్యయ పరిశీలకులుగా సునయన చౌహాన్లు నియమితులయ్యారు.ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తో కలిసి సాధారణ ఎన్నికల పరిశీలకులు కొర్ర లక్ష్మి ఆలియాబాదు మున్సిపాలిటిలోని పోలింగ్ బూతులను పరిశీలించి కావలసిన మౌలిక సదుపాయాలను, రేలింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఏర్పాటు చేయనున్న జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అంతకు ముందు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన సాధారణ ఎన్నికల పరిశీలకులు కొర్రలక్ష్మిని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పూల మొక్క అందంచి ఆహ్వానం పలికారు...

## సంగారెడ్డి జిల్లాలో 11 మున్సిపాలిటీలకు ఎన్నికల సమన్వయకర్త గా .మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి నియామకం.

**సంగారెడ్డి, జనవరి 28,మన మహతి న్యూస్....**సంగారెడ్డి జిల్లా పరిధిలోని జహీరాబాద్, కోహీర్, సదాశివాపేట, సంగారెడ్డి, ఇస్నాపూర్, గడ్డపోతారం, గుమ్మడిదల, ఇంద్రేశం, జిన్నారం, అందోల్--జోగిపేట్, నారాయణఖేడ్ మున్సిపాలిటీలకు ఎన్నికల సమన్వయకర్తగా మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి గారిని మాజీ మంత్రివర్యులు హరీష్ రావు గారు నియమించినన్నట్లు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు తెలిపారు.రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని మరింత బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో సమన్వయం మెరుగుపరచడం లక్ష్యంగా మాజీ మంత్రివర్యులు, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గారు ఈ నియామకం చేసినట్లు ఆయన వివరించారు. పట్లోళ్ల శశిధర్ రెడ్డి అనుభవం పార్టీకి ఎన్నికల్లో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.





# గణతంత్ర వేడుకల సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసే నివాళులర్పించిన

**అమరావతి వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ప్రెసిడెంట్ మెహర్ బాబా!**
**సమైక్య ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నరేష్ - దిలీప్ కుమార్!**
**శాసనసభ్యులు వారు**
**తిరువూరు పట్నంలో ఎక్కడ గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు?**
**గణతంత్ర వేడుకల్లో పాల్గొనకుండా ఉన్న శాసనసభ్యులు!**
**గణతంత్ర వేడుకలను అంబేద్కర్ను అవమానపరిచినట్లే!**
**సామాజికవేత్త మెహర్ బాబా వాసం**

మన మహతి న్యూస్:జనవరి.27 తిరువూరు ప్రతినిధి:భ్రమరాంబ




77.వ గణతంత్ర వేడుకలు సందర్భంగా తిరువూరు బోసు బొమ్మ సెంటర్ నందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మెహర్ బాబా,నరేష్,దిలీప్ కుమార్, అనంతరం ముక్ ప్రజా గళం న్యూస్ ఛానల్ కార్యాలయము నందు అంబేద్కర్ చిత్ర పటాని కి పూలమాలవేసి గణతంత్ర వేడుకల జెండాను ఆవిష్కరించిన మానవ హక్కుల చైర్ పర్సన్ డాక్టర్ చలమల హైమావతి. ఈ సందర్భంగా మెహర్ బాబా మాట్లాడుతూ గణతంత్ర వేడుకలు అంటే లేక అంబేద్కర్ జయంతి వర్ధంతిలంటే మహానుభావుల ఆశలను నెరవేర్చటం,వారి ఆసియాల కోసం పనిచేయటం పనిచేసే వాళ్ళలో తిరువూరు నియోజవర్గానికి ప్రథమ పౌరుడైన శాసనసభ్యులు తిరువూరు నియోజవర్గ పరిధిలో ఒక్క గణతంత్ర వేడుకల్లోనైనా పాల్గొనకు పోవడం ఈరోజు గణతంత్ర వేడుకలను,అంబేద్కర్ను అవమాన పరిచినట్లుగానే సామాజికవేత మెహర్ బాబా ఆరోపించారు.తిరువూరు నియోజవర్గంలోకి అంబేద్కర్ పెట్టిన భిక్షతో రాజకీయంలోకి వచ్చినటువంటిఈ నాయకులు ఒక శాసనసభ్యులనే కాదు ఈరోజు తిరువూరు నియోజవర్గంలో దళితులుగా పుట్టి అంబేద్కర్ వారసులుగా చలామణి అవుతూ ఈరోజు తిరువూరు నియోజవర్గంలో ఉన్నటువంటి నాయకులు తిరువూరులో బోసుమము సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఒక్క పూలమాలవేసి నివాళులర్పించుకుపోవడం ఈరోజు అంబేద్కర్ ను అవమానించడమేనని నియోజకవర్గ ప్రతిపక్ష,ప్రజాపక్ష, దళిత యువ నేత,మెహర్ బాబా ఆవేదన వ్యక్తం చేశారు. శాసనసభ్యులు విషయంలో చాలామంది కి అందుబాటులో ఉంటలేదని ఆరోపణలు లేకపోలేదు అదేవిధంగా ఈరోజు గణతంత్ర వేడుకలు రిపబ్లిక్ డే చూసుకుంటే ఈరోజు తిరువూరు నియోజవర్గంలో శాసనసభ్యులు కనపడకపోవడం ఇది నిజమేనని ప్రజలు భావిస్తున్నట్లుగా మెహర్ బాబా తెలిపారు. తిరువూరు నియోజవర్గంలో,తిరువూరులో ఉన్న వాటర్ లకు నిజంగా బుద్ధుంటే ఇటువంటి స్థానికేతరులైన బ్రిటిష్ వారిని తీసుకొచ్చి గెలిపించి వాళ్ళకి భజనలు చేయరని ఈ సందర్భంగా మెహర్ బాబా ఆరోపించారు. ఒక సామాజిక వేతగా ఒక జర్నలిస్టుగా ఈ శాసనసభ్యులకు ఎంతో మేలు చేసి ఉంటే ఈరోజు నాలాంటి సామాజికవేత్తలను జర్నలిస్టులను కూడా పక్కనపెట్టి ఓన్లీ కొంతమంది భజనపరులకు మాత్రమే ప్రయారిటీ ఇస్తున్న ఈ శాసనసభ్యులకు త్వరలోనే తిరువూరు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఈ సందర్భంగా మెహర్ బాబా తెలిపారు. తిరువూరు నియోజవర్గ ప్రజలు తిరువూరు ప్రజలు పార్టీలకు అతీతంగా ఏ నాయకుడు ఏం చేస్తున్నాడో ఏ నాయకులు ఎంతెంత దోచుకుంటున్నారు ఏమి దోసుకుంటున్నారు మన నియోజకవర్గ నిధులను ఒక్కసారి తిరువూరు నియోజవర్గ ప్రజలు తిరువూరు ప్రజలు ఒక్కసారి గుర్తు చేసుకోవాలని ఈ సందర్భంగా మెహర్ బాబా తెలిపారు.

# లక్ష్మీదేవి పల్లి లో ఘనంగా ప్రారంభమైన సమ్మక్క సారలమ్మ జాతర

**- భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు: గుడిపూడి ఆదిలక్ష్మి**

మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి



లక్ష్మీ దేవి పల్లి మండలంలోని లక్ష్మీ దేవి పల్లి పంచాయతీ కార్యాలయం ప్రక్కనున్న సమ్మక్క–సారలమ్ గద్దెల వద్ద గిరిజన ఇలవేల్పు సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలు బుధవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. జాతర కమిటీ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.కోయ పూజారులు జాతర ఉత్సవాలకు వచ్చి సారలమ్మను గద్దెల వద్దకు తీసుకువచ్చి ప్రతిష్టించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తమ మొక్కలను చెల్లించుకున్నారు.

# బిఆర్ఎస్ తరపున పొన్న రాజేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు.



సంగారెడ్డి, జనవరి 28,మన మహతి న్యూస్...

.సంగారెడ్డి పట్టణంలోని 12వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ తరపున పొన్న రాజేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం, పట్టణ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పొన్న రాజేందర్ రెడ్డి తెలిపారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# కేసీఆర్ నల్లగొండను దత్తత తీసుకుని అభివృద్ధి చేశారు




నల్లగొండ, జనవరి 28 : నల్లగొండలోని బీఆర్ఎస్ క్యాంప్ ఆఫీస్‌లోఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ జడ్పి చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ మున్సిపాలిటీని గతంలో కాంగ్రెస్ పాలకులు నిర్లక్ష్యం చేశారన్నారు.నల్గొండను సుందర నగరంగా మార్చింది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ నల్లగొండను దత్తత తీసుకుని అభివృద్ధి చేశారన్నారు. రూ.1300 కోట్లతో పట్టణంలో ఐటీ హబ్, మెడికల్ కళాశాల, రోడ్ల అభివృద్ధి, త్రాగు నీరు, శానిటేషన్,అండర్ గ్రౌండ్ డ్రైనేజి, ట్రాఫిక్ జంక్షన్ లు, అభివృద్ధి చేసుకున్నామన్నారు. కేటీఆర్ ప్రత్యేక చొరవతో వందల కోట్ల నిధులు తెచ్చి నల్గొండ అభివృద్ధి చేసుకున్నాం. కార్పొరేషన్‌కు అర్హత వచ్చింది అంటే అది బీఆర్ఎస్ చొరవే. అందరి సౌకర్యం కొరకు ఏర్పాటు చేసిన ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌ను మంత్రి క్యాంపు కార్యాలయంగా మార్చుకున్నారు. ఫ్లైఓవర్, ఔటర్ రోడ్డు కాంట్రాక్టర్లను బెదిరించి వసూలు చేసిన డబ్బులతో స్కూల్ కట్టి వాళ్ల పేరు పెట్టుకున్నారు.రూ.36 కోట్ల నిధులతో ఎన్‌జీ కళాశాల అభివృద్ధికి నిధులు తీసుకొచ్చినం. కళా భారతికి 90 కోట్ల నిధులు శాంక్షన్ ఐయింది. కానీ పనులు ప్రారంభం కాలేదని కంచర్ల భూపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఛాయా సోమేశ్వరాలయం అభివృద్ధి పనులకు టెండర్ ఎందుకు పిలువడంలేదని ప్రశ్నించారు. నల్గొండ మున్సిపల్ అభివృద్ధికి బీఆర్ఎస్ కట్టుబడి ఉంది. నల్గొండ అభివృద్ధికి ఇప్పటివరకు ఎన్ని నిధులు తెచ్చినవని ఆర్ అండ్ బి మినిస్టర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# పిల్లలు పుట్టిన తర్వాత కల్యాణ లక్ష్మి చెక్కులు ఇస్తారా

కొల్లాపూర్, జనవరి 28 : నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు వచ్చినటువంటి కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇస్తారా... ఇవ్వరా.. అని సింగోటం గ్రామ ఉపసర్పంచ్ తమటం సాయి కృష్ణ గౌడ్ స్థానిక ఎమ్మెల్యేతోపాటు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.బుధవారం సాయి కృష్ణ గౌడ్ స్థానిక నాయకులతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కొల్లాపూర్ నియోజకవర్గంలో దాదాపుగా రెండు నెలల సమయం కావస్తున్నా ఇంకా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయకపోవడం ఎంత దౌర్భాగ్యమని మండిపడ్డారు. పెళ్లి అయిన ఆడపడుచులకు పిల్లలు పుట్టిన తర్వాత కల్యాణ లక్ష్మి చెక్కులు ఇస్తారా.. అని ప్రశ్నించారు.వచ్చిన కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయకపోవడం ఎవరి నిర్లక్ష్యం.. స్థానిక మంత్రిదా..? సంబంధిత అధికారులదా...? చెప్పాలని డిమాండ్ చేశారు. ఆడపడచులకు లక్ష రూపాయలతోపాటు తులం బంగారం ఇస్తామన్నారు. తులం బంగారం ఎక్కడ పోయిందో ఏమో కానీ.. వచ్చిన చెక్కులు కూడా ఎందువలన ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలన్నారు. వచ్చిన చెక్కులు వెంటనే లబ్ధిదారులకు ఇవ్వకుంటే అన్ని పార్టీలను కలుపుకుని ధర్నా చేస్తామన్నారు.

# అజిత్ పవార్ మరణం మహారాష్ట్ర రాజకీయాలకు తీరని లోటు



హైదరాబాద్, జనవరి 28: మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ నాయకుడు అజిత్ పవార్ బుధవారం ఉదయం బారామతి వద్ద జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మృతి చెందారు. ఆయన మృతిపట్ల ప్రధాని మోదీ సహా కేంద్రమంత్రులు, ప్రముఖ నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, మంత్రి సీతక్క, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి కేటీఆర్ తదితరులు పవార్ మృతికి సంతాపం తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కేసీఆర్ సంతాపం.అజిత్ పవార్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్సంతాపం ప్రకటించారు. రైతు ఉద్యమ నేతగా తన ప్రజా జీవితాన్ని ప్రారంభించి, మహారాష్ట్ర రాజకీయాల్లో సీనియర్ రాజకీయ నేతగా ఎదిగి, పలు హోదాల్లో పనిచేసిన పవార్ మరణం ఆ రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటు అన్నారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మంత్రి సీతక్క దిగ్భ్రాంతి అజిత్ పవార్ అకాల మరణం పట్ల మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం మహారాష్ట్ర రాజకీయాలకు, ప్రజా జీవితానికి తీరని నష్టమని పేర్కొన్నారు. ప్రజాసేవలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఈ విషాద సమయంలో పవార్ కుటుంబ సభ్యులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు ప్రగాఢ సానుభూతి తెలిపారామె. వారి ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబానికి దుఃఖాన్ని తట్టుకునే శక్తి ఇవ్వాలని మంత్రి సీతక్క భగవంతుణ్ని ప్రార్థించారు.టీపీసీసీ చీఫ్ సంతాపంఅజిత్ పవార్ చనిపోవడం పట్ల టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్) తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మహారాష్ట్ర రాజకీయాల్లో గొప్ప నాయకుడిగా ఎదిగిన వ్యక్తి అజిత్ పవార్ అని, ఆయన మరణం రాష్ట్ర రాజకీయాల్లో తీరని లోటు అని అన్నారు. అజిత్ మృతిపట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అజిత్ పవార్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని ఆయన అన్నారు.షాక్‌కు గురయ్యా: కేటీఆర్మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మృతికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్సంతాపం తెలియజేశారు. అజిత్ పవార్ మరణ వార్త విని షాక్‌కు గురైనట్లు తెలిపారు. అజిత్ పవార్ మృతి ఆ రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటు అని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి కేటీఆర్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# చేనేత కార్మికుల రుణాలు మాఫీ చేయడంలో ప్రభుత్వం విఫలం

నల్లగొండ రూరల్, జనవరి 28 : చేనేత కార్మికుల రుణాలు మాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైందని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ అన్నారు. నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో చేనేత రుణాలు పొంది మాఫీ కానీ పలువురు కార్మికులు బుధవారం జిల్లా కేంద్రంలోని చేనేత జౌళి శాఖ కార్యాలయం ఎదుట ఆందోళన చేయడంతో పాటు, తక్షణమే రుణాలు మాఫీ చేయాలని కోరుతూ ఏడీ ద్వారక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేనేత కార్మికుల రుణాలు మాఫీ చేస్తామని మాట ఇచ్చిన ప్రభుత్వం ఆ మాటను నిలబెట్టుకోవడంలో విఫలమైందన్నారు. చేనేత కార్మికులు ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఎందరో ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల రుణాల మాఫీకి రూ.46 కోట్లు కేటాయించిన ప్రభుత్వం వాటిని మాత్రం ఎన్నికలు వస్తున్నప్పుడే విడుదల చేస్తూ మభ్య పెడుతుందన్నారు.ఇప్పటివరకు రూ.33 కోట్లు మాత్రమే విడుదల చేసినప్పటికీ , ప్రభుత్వ నిబంధనల ప్రకారం రుణాలు పొంది కటాఫ్ డేటు ఉన్నప్పటికీ, రుణాలు మాఫీ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. దీనికి తోడు చేనేత శాఖ అధికారుల నిర్లక్ష్యం కూడా తోడైందన్నారు . జిల్లా వ్యాప్తంగా ఎందరో కార్మికులు రుణాలు మాఫీ కాక, నిత్యం జిల్లా కేంద్రంలోని చేనేత శాఖ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని, అధికారులు సమాధానం చెప్పడంలో నిర్లక్ష్యంగా వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్, యూనియన్ బ్యాంకుల్లో రుణాలు పొందిన లబ్ధిదారులకు మాఫీ కాలేదని ఆరోపించారు. ఆ బ్యాంకర్లు ఇప్పటివరకు లిస్ట్? అందజేయడం లేదని చెప్పారు.

# రాజీనామా చేయలే ఇంకా ఆ పార్టీలోనే ఉన్నా ఎమ్మెల్యే దానం నాగేందర్ ఊహించని ట్విస్ట్




ఖైరతాబాద్ : ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. ఈ నెల 30వ తేదీన ఉదయం స్పీకర్ కార్యాలయంలో హాజరుకావాలని దానం నాగేందర్‌ను ఆదేశించారు. దానంతో పాటు ఆయనపై ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి కూడా నోటీసులు అందాయి. 30న ఉదయం 10:30 గంటలకు బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరగనుండగా.. మధ్యాహ్నం 12:00 గంటలకు బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరగనుంది. ఈ క్రమంలోనే.. ఈ ఎపిసోడ్ లో కీలక పరిణామం చోటుచేసుకుంది. తాను బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి రాజీనామా చేయలేదని.. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. తన అనర్హత పిటిషన్‌పై అఫిడవిట్ దాఖలు చేసిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్.. ఆ పిటిష న్‌ను కొట్టివేయాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. పార్టీ మారినట్లు చెబుతున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ఆధారాలు లేనివని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తనను చేసినట్లు ఇప్పటివరకు తనకు ఎలాంటి అధికారిక సమాచారం అందలేదని కూడా అఫిడవిట్‌లో పేర్కొన్నారు.2024 మార్చి నెలలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సమావేశానికి హాజరైన విషయాన్ని దానం నాగేందర్ అంగీకరించారు. అయితే ఆ సమావేశానికి తాను పూర్తిగా వ్యక్తిగత హోదాలోనే వెళ్లానని, పార్టీ ప్రతినిధిగా గానీ, పార్టీ మారాలనే ఉద్దేశంతో గానీ తాను హాజరుకాలేదని స్పష్టం చేశారు. ఒక రాజకీయ నాయకుడిగా వివిధ సమావేశాలకు హాజరవడం సహజమని, దానిని పార్టీ ఫిరాయింపుగా చిత్రీకరించడం సరికాదన్నారు. మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగానే తాను పార్టీ మారినట్టు బీఆర్ఎస్ భావిస్తోందని, కానీ మీడియా కథనాలు చట్టపరమైన ఆధారాలు కాదని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. కేవలం ఊహాగానాలు, వార్తా కథనాల ఆధారంగా అనర్హత పిటీషన్‌ను కొనసాగిం చడం తగదని ఆయన అభిప్రా యపడ్డారు. తనపై పార్టీ ఫిరాయింపుల ఆరోపణలకు ఎలాం టి బలమైన ఆధారాలు లేవని, అందు వల్ల తనపై దాఖలైన అనర్హత పిటీషన్‌ను కొట్టివేయాలని దానం నాగేందర్ స్పీకర్‌ను కోరారు. ఈ వ్యవహారంపై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది.. రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు స్పీకర్ నోటీసులు జారీ చేసిన తరుణంలో ఆయన అఫిడవిట్ దాఖలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నెల 30న విచారణకు హాజరుకావాలన్న స్పీకర్ దానం నాగేందర్‌కు నోటీసులు జారీ చేశారు. ఆయనపై అనర్హత పిటిషన్ వేసిన కౌశిక్?రెడ్డిని కూడా అదే రోజు విచారణకు రావాలని ఆదేశించారు. ఈ క్రమంలో దానం అఫిడవిట్ పొలిటికల్‌గా కొత్త చర్చకు తెరలేపింది.

# నయీం మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం

హైదరాబాద్, జనవరి28: రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన గ్యాంగ్‌స్టర్ నయీం అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మనీలాండరింగ్ ఆరోపణలపై సుదీర్ఘంగా దర్యాప్తు జరిపిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు.. తాజాగా హైదరాబాద్‌లోని రంగారెడ్డి కోర్టులో ఛార్జిషీట్‌ను దాఖలు చేశారు. మనీ లాండరింగ్ నివారణ చట్టం-2002 కింద ఈడీ ఛార్జిషీట్‌ను తయారు చేసింది. ఆ ఛార్జిషీటును పరిగణలోకి తీసుకుని పరిశీలించిన కోర్టు విచారణకు స్వీకరించింది.

# బస్సులో వెళ్తున్న విద్యార్థికి ఊహించని ప్రమాదం

**కోనసీమ జిల్లా, జనవరి 28:** జిల్లాలోని ముమ్మిడివరం మండలం అన్నంపల్లి టోల్ ప్లాజా వద్ద జరిగిన ప్రమాదంలో ఓ విద్యార్థి మరణించాడు. మృతుడిని అన్నంపల్లి పంచాయతీ పరిధిలోని లక్ష్మిదేవిలంక గ్రామానికి చెందిన సోంపల్లి వెంకట రవీంద్ర(16)గా గుర్తించారు. రవీంద్ర అమలాపురంలోని నారాయణ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం ఉదయం ఆర్టీసీ బస్సు ఎక్కి కళాశాలకు వెళ్లేందుకు బయలుదేరాడు. బస్ ఎక్కిన కొద్దిసేపటికే టోల్ ప్లాజా వద్ద బస్?లో నుంచి తల బయటకు పెట్టగా, టోల్‌గేట్ వద్ద ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు.దీంతో ఆ విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ దుర్ఘటనతో స్థానికంగా విషాద వాతావరణం నెలకొంది. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంతో బస్సులోని ప్రయాణికులు, స్థానికులు షాక్‌కు గురయ్యారు. విద్యార్థి మృతి తెలియజేశారు. దీంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. కాలేజ్‌కు వెళ్లేందుకు బయలుదేరిన తమ కుమారుడు కాసేపటికే ఇలా విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.




# మేజర్ మల్లాకు రూ.1.25 కోట్ల బహుమతి

**- 'కీర్తి చక్ర' అవార్డుకు అందించిన ప్రభుత్వం**



**అమరావతి:** శ్రీకాకుళం జిల్లాకు చెందిన మేజర్ మల్లా రామగోపాల్ నాయుడుకి ప్రభుత్వం 1.25 కోట్ల నగదు బహుమతి ప్రకటించింది. ఈమేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు ఉత్తర్వులు జారీ చేశారు. మేజర్? మల్ల రామగోపాల్ నాయుడుకి కేంద్ర ప్రభుత్వం 2024లో స్వాతంత్ర్య దినోత్సవం రోజున 'కీర్తి చక్ర' అవార్డు ప్రదానం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్డ్మ ఫోర్సుల్లో 'చక్ర' అవార్డు గ్రహీతలకు నగదు బహుమతులు ప్రకటించింది. చర్యలు తీసుకోవాలని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌కు ఆదేశించింది.

# ఏపీలో ఇంట్రస్టింగ్ సీన్ మంత్రికి మరో మంత్రి రిక్వెస్ట్



**అమరావతి, జనవరి28 :** ఏపీలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. ఓ మంత్రికి మరో మంత్రి వినతి పత్రం సమర్పి ంచారు. ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు.. రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. సాధారణంగా ప్రజలు, రాజకీయ నేతలకు, ప్రభుత్వ అధికారులకు వినతి పత్రాలు సమర్పిస్తూ ఉంటారు. తమ ప్రాంతంలోని సమస్యలను ఏకరవు పెడుతూ.. వాటిని పరిష్కరించాలంటూ వినతి పత్రాలు, విజ్ఞాపనలు చేస్తుంటారు. కానీ ఇక్కడ ఓ మంత్రి.. మరో మంత్రికి వినతి పత్రం సమర్పించడం విశేషం. ఇక అసలు విషయానికి వస్తే..ఏపీ ప్రభుత్వం ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి భూముల మార్కెట్ విలువలు పెంచాలని నిర్ణయం తీసుకుంది. భూముల మార్కెట్ విలువ పెంపుతో రిజిస్ట్రేషన్ ఛార్జీలు, స్టాంప్ డ్యూటీ ఫీజులు పెరగనున్నాయి. ఈ నేపథ్యంలో భూముల మార్కెట్ విలువ పెంపు ప్రతిపాదనలను రాయచోటి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధిలో ఆపివేయాలంటూ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.. ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్?ను కోరారు. రాయచోటి ప్రాంతవాసులు, రియల్ ఎస్టేట్ రంగం ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని నిలిపివేయాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్?రెడ్డి.. అనగాని సత్య ప్రసాద్?ను కోరారు. సచివాలయంలో మంత్రి అనగాని సత్యప్రసాద్?ను కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ వినతిపై అనగాని సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది.మరోవైపు ఈ భేటీ సందర్భంగానే రాయచోటి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మండిపల్లి.. మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి ఉన్న సమయంలో.. భూముల మార్కెట్ విలువను భారీగా పెంచిన సంగతిని గుర్తు చేశారు. అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని ఏపీ ప్రభుత్వం ఇటీవల రాయచోటి నుంచి మదనపల్లెకి మార్చిన విషయం తెలిసిందే. మార్చిన నేపథ్యంలో పాత మార్కెట్ విలువను కొనసాగిస్తే రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతింటుందని మండిపల్లి వివరించారు. వాస్తవ మార్కెట్ ధరల కంటే ప్రభుత్వ మార్కెట్ ధరలు, రిజిస్ట్రేషన్ విలువలు ఎక్కువగా ఉండటంతో రిజిస్ట్రేషన్ల సంఖ్య తగ్గిందని వివరించారు.

# టీటీడీ నెయ్యి కల్తీపై నివేదికపై ఏపీ కేబినెట్‌లో చర్చ



**అమరావతి:**(బుధవారం) సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో టీటీడీ నెయ్యి కల్తీ నివేదికపై చర్చ జరిగింది. నెయ్యి కల్తీపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంపై కేబినెట్ మీటింగ్ లో మంత్రులు పలు విషయాలను సీఎంకు వివరించారు. అప్పటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన బ్యాంకు అకౌంట్ లో రూ.4.50 కోట్లు జమ అయ్యాయని మంత్రులు అన్నారు. అధికారులు కూడా సీఎంకు పలు విషయాలను వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నెయ్యి కల్తీ జరిగిందనేది యదార్థమని అధికారులు తెలిపారు. కాంట్రాక్ట్ తీసుకున్న డెయిరీకి పాల సేకరణ సామర్థ్యం లేదని అధికారులు వెల్లడించారు. ఈ సమావేశంలో కల్తీ నెయ్యికి సంబంధించి మంత్రులు మరికొన్ని విషయాలను సీఎం వద్ద ప్రస్తావించారు. కాంట్రాక్ట్ తీసుకున్న డెయిరీలు కొన్ని రసాయనాలు మిశ్రమం ఉపయోగించి నెయ్యి తయారు చేశారని మంత్రులు వెల్లడించారు. వైసీపీ హయాంలో తప్పు చేసి ఇప్పుడు కూటమి ప్రభుత్వం మీద నెట్టే ప్రయత్నం చేశారని మంత్రులు అన్నారు. సిట్ నివేదిక వచ్చిన తరువాత మాట్లాడుదామని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. వైసీపీ నేరప్రవృత్తి అలానే ఉంటుందని, కోడి కత్తి, బాబాయి గొడ్డలి, గులక రాయి కేసులు ఎలా చేశారో మీరు చూశారు కదా? అని సీఎం అన్నారు.

# జగన్ హయాంలో ఏపీని గంజాయి మయంగా మార్చారు




**విజయవాడ, జనవరి 28 :** వైసీపీ అధినేత వైఎస్.జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో ఏపీని గంజాయి మయంగా మార్చారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో గంజాయిని స్కూల్ వరకు తీసుకువచ్చారని ఆగ్రహించారు. ఎన్టీఆర్ జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై దండయాత్ర పేరుతో బుధవారం ర్యాలీ నిర్వహించారు. రామలింగేశ్వర నగర్ నుంచి బెంజి సర్కిల్ వరకు ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మీడియాతో మాట్లాడుతూ.. డ్రగ్స్‌పై దండయాత్ర పేరుతో ప్రజల్లో అవగాహన తెచ్చేలా?ల కార్యక్రమాలు చేపట్టారని వెల్లడించారు.డ్రగ్స్‌పై ఉక్కుపాదం.చంద్రబాబు సీఎంగా బాధ్యతలు స్వీకరించాక.. నేడు ఉన్నతస్థాయిలో డ్రగ్స్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారని తెలిపారు. ఈగల్‌ను ఏర్పాటుచేసి మత్తు పదార్థాల రవాణాపై తమ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని చెప్పుకొచ్చారు. ఏపీలో ఎక్కడామత్తు పదార్థాలు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో గంజాయి సాగు అనేది లేకుండా నిర్మూలించారని చెప్పుకొచ్చారు. సమాజం హితం కోసం అధికారులు డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో మహిళా కానిస్టేబుళ్లు సైకిల్ యాత్ర చేస్తున్నారని వెల్లడించారు.డ్రగ్స్ సమాచారం తెలిస్తే పోలీసులకు చెప్పాలి..డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేం దుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని సూచించారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు చెప్పాలని కోరారు. ఇలాంటి అవగాహన యాత్ర ద్వారా ప్రజల్లో మార్పు రావాలని ఆకాంక్షించారు. డ్రగ్స్ బారిన పడిన వారి వివరాలు తెలిసినా చెప్పాలని పేర్కొన్నారు. వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మార్పు తెస్తారని తెలిపారు. ఈ డ్రగ్స్ వల్ల ఎన్నో జీవితాలు, కుటుంబాలు వీధిన పడుతున్నాయని వెల్లడించారు. పోలీసులు స్వయంగా యాత్రలు చేపట్టి ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ప్రయత్నించడం మంచి పరిణామమని తెలిపారు.

# కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో పవన్ భేటీ కీలక అంశాలపై చర్చ




**న్యూఢిల్లీ, జనవరి 28:** ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్‌తో పవన్ సమావేశమయ్యారు. పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అనేక కీలక అంశాలపై ఈ సమావేశంలో వినతిపత్రం సమర్పించారు పవన్. పీఎం గతి శక్తి పథకం కింద పిఠాపురం పరిధిలో సామర్లకోట – ఉప్పాడ రోడ్డుపై రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టాలని కోరిన పవన్.. ఇది ట్రాఫిక్ సమస్యలను తగ్గిస్తుందని అన్నారు. జాతీయ రైల్వే ప్రణాళిక – 2030లోని మాన్యువల్ లెవల్ క్రాసింగ్‌లను తొలగించాలనే లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుందని పవన్ వివరించారు.ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలని పవన్ విజ్ఞప్తి చేశారు. శక్తిపీఠం, పాదగయ, శ్రీపాద వల్లభస్వామి ఆలయాలు ఉన్న ఈ పట్టణానికి తగిన మౌలిక వసతులు, ఆధునిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. పిఠాపురం నుంచి కాకినాడకు నేరుగా రైలు కనెక్టివిటీ ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం సామర్లకోట మీదుగా వెళ్లాల్సి ఉండటంతో ప్రయాణికులు, సరుకు రవాణాకు ఎక్కువ సమయం పడుతోందని, అనేక ఇబ్బం దులు ఎదురవుతున్నాయని కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు.కాగా.. ఢిల్లీ పర్యటనలో భాగంగా పవన్ కళ్యా ణ్ మరికొంత మంది కేంద్రమంత్రులతో భేటీ అవనున్నారు. సాయంత్రం 5 గంటలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పవన్ సమావేశమవుతారు. అలాగే కేంద్ర వ్యవసాయ శాఖ మం త్రి శివరాజ్ సింగ్ చౌహాన్?తో డిప్యూటీ సీఎం భేటీ అవన ఉు న్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు పెండింగ్ అంశా లను త్వరగా పరిష్కరించాలని సందర్భంగా కేంద్రమ ంత్రులను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరనున్నట్లు తెలుస్తోంది.

# అజిత్ పవార్ మృతిపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి



**అమరావతి, జనవరి28 :** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్(66) విమాన ప్రమాదంలో దుర్మరణం చెందడం దేశ రాజకీయాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతగా ఉన్న అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం బుధవారం ఉదయం ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో అజిత్ పవార్ సహా మొత్తం ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘోర ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు(తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా అజిత్ పవార్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.అజిత్ పవార్ మృతిపై సీఎం చంద్రబాబు సంతాపం. ఉదయం విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ హఠాత్తుగా మరణించడం నన్ను దిగ్భ్రాంతికి గురిచేసింది. తీవ్ర బాధకు గురిచేసింది. ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు, అనుచరులకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను' అని సీఎం చంద్రబాబు అందులో పేర్కొన్నారు.అజిత్ పవార్ మృతిపై కేబినెట్ సంతాపం. విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మృతిపై ఏపీ కేబినెట్ సంతాపం వ్యక్తం చేసింది. మంత్రి మండలి సమావేశం ప్రారంభ సమయంలో అజిత్ పవార్ విమాన ప్రమాద ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించారు. ప్రమాదంలో అజిత్ పవార్‌తో సహా ఐదుగురు చనిపోవడంపై విచారం వ్యక్తం చేశారు. అజిత్ పవార్?తో తనకు ఉన్న పరిచయాన్ని సీఎం గుర్తు చేసుకున్నారు. ముంబై నుంచి బారామతి వెళ్తుండగా జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ మరణంతో దిగ్భ్రాంతికి లోనయ్యానని తెలిపారు. మహారాష్ట్ర రాజకీయాల్లో అజిత్ పవార్ మృతి తీరని లోటని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.అజిత్ పవార్ మృతిపై పవన్ కల్యాణ్ సంతాపం.మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ అధ్యక్షుడు, ఎన్డీఏ కూటమి నాయకులైన అజిత్ దాదా పవార్ ఈరోజు జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మరణించారనే విషాద వార్త విని తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం సోషల్ మీడియా వేదికగా అజిత్ పవార్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన చేసిన అంకితభావంతో కూడిన ప్రజాసేవ, మహారాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అందించిన అపారమైన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ప్రజల పట్ల అజిత్ పవార్‌కున్న నిరంతర నిబద్ధతను గౌరవంతో స్మరించుకుంటారని తెలిపారు. ఆయన మరణం పట్ల నేను ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఈ తీవ్ర దు:ఖ సమయంలో అజిత్ పవార్? కుటుంబ సభ్యులకు, అభిమానులకు, పార్టీ కార్యకర్తలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.అజిత్ పవార్ మృతిపై పీవీఎన్ మాధవ్ విచారం.అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మృతి చెందడంపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హృదయ విదారక ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో మృతుల కుటుంబాలకు తన హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. మృతుల కుటుంబాలకు భగవంతుడు ధైర్యం చేకూర్చాలని ఆకాంక్షించారు.అజిత్ పవార్ మృతికి రామ్మోహన్ సంతాపం.అజిత్ పవార్ మృతికి కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ దుర్మరణం చెందడం అత్యంత విషాదకరమని తెలిపారు. ఈ ఘటనతో ఆయన కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు, అలాగే ఈ నష్టంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక సానుభూతి వ్యక్తం చేశారు. ప్రజాజీవితంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలవాలని, ఈ కఠిన సమయంలో శోకతప్తులైన కుటుంబానికి, అభిమానులకు ధైర్యం, బలం కలగాలని రామ్మోహన్ నాయుడు ఆకాంక్షించారు.రాజకీయాల్లో కీలక నేత పవార్..మహారాష్ట్ర రాజకీయాల్లో అజిత్ పవార్ అత్యంత ప్రభావవంతమైన నేత. అనేక పర్యాయాలు ఉప ముఖ్యమంత్రిగా, మంత్రిగా పనిచేశారు. మహారాష్ట్ర రాష్ట్ర అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. ఈ విషాద వార్త నేపథ్యంలో మహారాష్ట్రలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# జగన్ హయాంలో భూములు దోచుకున్నారు మాధవీరెడ్డి ధ్వజం



**కడప, జనవరి 28 :** కడప టీడీపీ ఎమ్మెల్యే మాధవీరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు పంపిణీ చేస్తున్న పట్టాదారు పాసుపుస్తకాలపై ఉన్న రాజముద్రను చూసి వైసీపీ నాయకులు భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. భూమి రీసర్వే పేరుతో జగన్ రెడ్డి చేసిన దోపిడీలు, దుర్మార్గాలు, అక్రమాలు ప్రజలు మర్చిపోలేదని అన్నారు. బుధవారం కడపలో మాధవీరెడ్డి పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు.వేల ఎకరాలు దోచుకున్నారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల భూములను జగన్ రెడ్డి వేల ఎకరాలు దోచుకున్నారని మాధవీరెడ్డి ఆరోపణలు చేశారు. భూ సర్వే రాళ్లపై జగన్ రెడ్డి బొమ్మ వేయడానికి రూ.650 కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ధ్వజమెత్తారు. పట్టాదారు పాసుపుస్తకాల్లో జగన్ బొమ్మ వేసుకోవడానికి రూ.20 కోట్లు దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజలకు మేలు చేశామని చెప్పుకొచ్చారు.జగన్ అరాచకాలకు భయపడ్డారు.జగన్ అరాచకాలకు భరించలేకనే ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని ఎమ్మెల్యే మాధవీరెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత రెవెన్యూ సదస్సులు నిర్వహించి.. 5 లక్షల ఫిర్యాదులు స్వీకరించిందని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు ప్రారంభించిందన్నారు. కేవలం సంవత్సరం వ్యవధిలోనే ఎన్నో భూ సమస్యలు పరిష్కరించి ప్రభుత్వ పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిందని ఎమ్మెల్యే వెల్లడించారు.

# జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అంశం వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, జనవరి28 :** ఏపీ రాజకీయాల్లో రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అంశం సంచలనం రేపుతోంది. ఈ అంశం మీద వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. బుధవారం రోజున భీమవరం నియోజకవర్గ నేతలు, ముఖ్య కార్యకర్తలతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అంశంపై జగన్ స్పందించారు. చంద్రబాబు, ఆయనకు మద్దతు ఇస్తున్న ఎమ్మెల్యేలు ఏస్థాయికి వెళ్లారో తెలియడం లేదని వైఎస్ జగన్ విమర్శించారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే ప్రభుత్వ ఉద్యోగి అయిన మహిళను బెదిరించి, భయపెట్టారని జగన్ ఆరోపించారు. ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్? వేధింపులు భరించలేక ఓ మహిళ ఆత్మహత్యాయత్నం చేసుకుందని ఆరోపించారు.సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మహిళను బలాత్కారం చేస్తే.. అధికార దుర్వినియోగం చేసి ఆ కేసును క్లోజ్ చేయించు కున్నారని వైఎస్ జగన్ ఆరోపించారు. మంత్రి సంధ్యారాణి పీఏ మీద ఒక ప్రభుత్వ ఉద్యోగిని ఫిర్యాదు చేస్తే.. బాధిత మహిళనే జైలుకు పంపారని మండిపడ్డారు. మంత్రి వాసంశెట్టి సుభాష్? రికార్డింగ్ డ్యాన్సులు వేశారంటూ జగన్ కూటమి ఎమ్మెల్యేలు, మంత్రులపై ఆరోపణలు చేశారు. రాష్ట్రం జంగిల్ రాజ్?గా మారిపోయిందని.. రాజకీయ కక్షలకు పాల్పడుతున్నారని వైఎస్ జగన్ ఆరోపించారు. తప్పుడు కేసులు పెడుతున్నారని.. తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారని అన్నారు.చంద్రబాబు అధికారంలోకి వచ్చి సుమారుగా రెండేళ్లు అవుతోందన్న జగన్. ఈ రెండేళ్లలో ప్రజలకు ఒక్క మంచైనా జరిగిందా అని ప్రశ్నించారు. తమ హయాంలో ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించామని.. ప్రతి నెలా ప్రజలను ఆదుకున్నామన్నారు. ప్రతి హామీని నిలబెట్టుకున్నామని.. ప్రభుత్వ సమస్యలకన్నా ప్రజల సమస్యలకే అధిక ప్రాధాన్యం ఇచ్చామన్నారు. చంద్రబాబు మాత్రం సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ అబద్ధపు హామీలు ఇచ్చారని.. ఆయనలా ప్రజలను మోసం కాదన్నారు.మద్యం షాపులో అవినీతి.. జగన్ ఆరోపణమరోవైపు ఏపీలోని మద్యం షాపులు అన్నీ చంద్రబాబు మనుషులేనన్న జగన్. దగ్గరుండి బెల్టుషాపులు కూడా నడిపిస్తున్నారని ఆరోపించారు. ఏపీలో ఎమ్మార్పీ రేట్లకు మద్యం దొరకడం లేదని.. బెల్టుషాపుల వద్ద 20 నుంచి 30 రూపాయలు పెంచి అమ్ముతున్నారని అన్నారు. అలాగే ఐదు బాటిళ్లకు ఒక కల్తీ బాటిల్ అమ్ముతున్నారంటూ జగన్ సంచలన ఆరోపణలు చేశారు. 150 నియోజక వర్గాలలో పాదయాత్ర.. వైఎస్ జగన్మ రోవైపు భీమవరం నేతలతో భేటీ సందర్భంగా పాదయాత్రపై జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏడాదిన్నర పాటు పాదయాత్ర చేస్తానన్న జగన్.. 150 నియోజకవర్గాల మీదుగా పాదయాత్ర ఉంటుందన్నారు. జగన్ 2.0లో కార్యకర్తలకు పెద్దపీట ఉంటుందని..కార్యకర్తల ద్వారా ప్రజలకు మరింత మంచి జరుగుతుందని వైఎస్ జగన్ అభిప్రాయపడ్డారు.

మన మహతి న్యూస్

గురువారం, జనవరి 29, 2026

manamahatinews.com

# అవినీతి కట్టడితో ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తున్నాం



**న్యూ ఢిల్లీ, జనవరి 28:** 2026 పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి.. దేశం వికసిత్ భారత్ వైపు పయనిస్తోందని చెప్పారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్లు కట్టించామని, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు.'పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. సామాజిక న్యాయం ప్రాతిపదికన కేంద్రం పనిచేస్తోంది. వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు విస్తరించాం. ప్రతి పౌరుడికి జీవిత బీమా కల్పించడం ప్రభుత్వ లక్ష్యం. ఆయుష్మాన్ భారత్?తో కోట్లమందికి వైద్యసేవలందిస్తున్నాం. వరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెం1 స్థానంలో నిలిచింది. అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజలో ఉంది' అని రాష్ట్రపతి వెల్లడించారు.దేశంలో స్పేస్ టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని రాష్ట్రపతి అన్నారు. భవిష్యత్‌లో అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని, జమ్మూకశ్మీర్‌లో అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందిందని రాష్ట్రపతి చెప్పారు.ఇంకా రాష్ట్రపతి తన ప్రసంగంలో ఏమన్నారంటే.. 'అవినీతి కట్టడితో ప్రభుత్వ ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తోంది. స్లాబ్‌ల తగ్గింపుతో దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. యూరోపియన్ యూనియన్?తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నాం. రూ.12లక్షల వార్షిక ఆదాయం వరకు ఆదాయపు పన్ను లేకుండా చేశాం. స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల్లోనూ భారత్ దూసుకెళ్తోంది. భారత్ పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతోంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్‌ను పవర్ హౌస్‌గా తయారు చేస్తున్నాం. భవిష్యత్‌లో 100 గిగావాట్ల న్యూక్లియర్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి చర్యలు. వికసిత్ భారత్?లో రైతుకు అధిక ప్రాధాన్యత' ఉంటుందని రాష్ట్రపతి స్పష్టం చేశారు.'గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్? జీ చట్టం తీసుకొచ్చాం. దేశాభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర కల్పించాం. ఆపరేషన్ సిందూర్.. మన సైనికుల సత్తా చాటింది. భారత్?పై దాడిచేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం చూసింది. రక్షణరంగ ఉత్పత్తుల ఎగుమతి రికార్డు స్థాయిలో పెరిగింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. నానో చిప్?ల తయారీపైనా భారత్ దృష్టి సారించింది. మైక్రో చిప్?ల తయారీలో స్వయంసమృద్ధి సాధించాలి. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో 15లక్షల ఉద్యోగాలు సృష్టించగలిగాం. ముద్ర యోజన ద్వారా చిరువ్యాపారులకు భారీగా రుణాలు'. వంటి ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాల్ని రాష్ట్రపతి తన ప్రసంగంలో వెల్లడించారు. పీఎం విశ్వకర్మ యోజనతో 20లక్షల మందికి శిక్షణ ఇస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు.

# అజిత్ పవార్ ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేశారు: కిషన్‌రెడ్డి



**ఢిల్లీ, జనవరి 28 :** మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దాదాపు నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఎంతో ఖ్యాతి గడించారని కీర్తించారు. అజిత్ పవార్ తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారన్నారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి, రాజకీయాల్లో రాణిస్తూ.. డిప్యూటీ సీఎం స్థాయికి అజిత్ పవార్ ఎదిగారని కీర్తించారు. మహారాష్ట్రకు సుదీర్ఘకాలం డిప్యూటీ సీఎంగా పనిచేశారని కొనియాడారు. మహారాష్ట్ర గ్రామీణ ప్రాంతాల్లో మరీ ముఖ్యంగా పశ్చిమ మహారాష్ట్ర ప్రాంతంపై పట్టు సాధించి.. తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారని కిషన్?రెడ్డి పేర్కొన్నారు.అజిత్ పవార్ మృతిపై రామచందర్ రావు దిగ్భ్రాంతి మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతిపై బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మరణించారని తెలిసి చాలా బాధపడుతున్నానని అన్నారు. పవార్ లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం తీరని లోటని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

# సంజయ్ గాంధీ నుంచి అజిత్ పవార్ వరకు ఆకాశంలో ప్రమాదాలు రాజకీయ విషాదాలు



**మహారాష్ట్ర :**మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ బుధవారం ఉదయం బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో మరణించారు. ఉదయం 8:45 గంటల ప్రాంతంలో పవార్, అతని బృందం ప్రయాణిస్తున్న విమానం బారామతిలో అత్యవసరంగా ల్యాండ్ కావడానికి ప్రయత్నించినప్పుడు ఈ ప్రమాదం జరిగింది. ఇంతకు ముందు కూడా పలువురు రాజకీయ నాయకులు విమాన, హెలికాప్టర్ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు. వారిని మరోసారి తలుచుకుందాం.విజయ్ రూపానీ – 2025 గతేడాది అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిరిండియా విమానం కూలిపోయిన ఘటనలో మరణించిన వారిలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఉన్నారు. 68 ఏళ్ల రూపానీ యూకేలోని తన కుటుంబాన్ని కలవడం కోసం ఆ విమానం ఎక్కారు దోర్జీ ఖండు – 2011అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి దోర్జీ ఖండు ఏప్రిల్ 30, 2011న హెలికాప్టర్ కూలిపోవడంతో మరణించారు. చైనా సరిహద్దుకు సమీపంలోని మారుమూల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ఐదు రోజుల తర్వాత శిథిలాలను గుర్తించారు.వై.ఎస్. రాజశేఖర రెడ్డి – 2009ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి సెప్టెంబర్ 2, 2009న నల్లమల కొండలలో హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. విస్తృతంగా గాలించడంతో ఒకరోజు తర్వాత ఆయన మృతదేహం లభ్యమైంది.జిందాల్, సురేందర్ సింగ్ – 2005పారిశ్రామికవేత్త, హర్యానా విద్యుత్ మంత్రి ఓపీ జిందాల్, మాజీ రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ కుమారుడు, మాజీ కేంద్ర మంత్రి సురేందర్ సింగ్ మార్చి 31, 2005న ఉత్తరప్రదేశ్‌లోని సహరాన్‌పూర్‌లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు.లోక్‌సభ స్పీకర్, టీడీపీ నాయకుడు జీఎంసీ బాలయోగి మార్చి 3, 2002న ఆంధ్రప్రదేశ్?లోని పశ్చిమ గోదావరి జిల్లాలో హెలికాప్టర్ కూలిపోవడంతో మరణించారు. యాంత్రిక లోపం కారణంగానే ఈ ప్రమాదం సంభవించిందని అధికారులు తేల్చారు. మాధవరావు సింధియా – 2001గ్వాలియర్ రాజ కుటుంబ సభ్యుడు, ప్రముఖ జాతీయ నాయకుడు మాధవరావు సింధియా సెప్టెంబర్ 30, 2001న ఉత్తరప్రదేశ్?లోని మెయిన్?పురి జిల్లాలో తన చార్టర్డ్ విమానం కూలిపోవడంతో మరణించారు. కాన్పూర్?లో ఒక ర్యాలీలో ప్రసగించడానికి ఆయన వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. సంజయ్ గాంధీ – 1980ఇందిరా గాంధీ కుమారుడు, జాతీయ రాజకీయాల్లో కీలక నాయకుడిగా చెలామణి అయిన సంజయ్ గాంధీ జూన్ 23, 1980న తాను నడుపుతున్న రెండు సీట్ల విమానం కూలిపోవడంతో మరణించారు. ఢిల్లీలోని సఫ్దర్?జంగ్ విమానాశ్రయం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది.గుర్నామ్ సింగ్ – 1973పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి గుర్నామ్ సింగ్ మే 31, 1973న ఢిల్లీలో జరిగిన విమాన ప్రమాదంలో మరణించారు.బల్వంత్ రాయ్ మెహతా – 1965గుజరాత్ రెండో ముఖ్యమంత్రి అయిన బల్వంత్ రాయ్ మెహతా 1965 ఇండో–పాకిస్థాన్ యుద్ధ సమయంలో మరణించారు. సరిహద్దు సమీపంలో ఆయన ప్రయాణిస్తున్న పౌర విమానాన్ని పాక్ వైమానిక దళం పొరపాటున యుద్ధ విమానంగా భావించి పేల్చేసింది.

# రూ.87 కోట్ల విలువైన సాఫ్ట్‌వేర్ డేటా చోరీ మాజీ టెకీపై కేసు




**బెంగళూరు:** సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేసిన ఐటీ ఇంజినీర్ రూ.87 కోట్ల విలువైన సాఫ్ట్?వేర్ డేటా చోరీ చేశాడు. సాఫ్ట్‌వేర్ సోర్స్ కోడ్‌ను దొంగిలించాడు. ఈ నేపథ్యంలో ఆ టెకీని ఉద్యోగం నుంచి ఆ కంపెనీ తొలగించింది. ఆ తర్వాత ఆయనపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. అమేడియస్ సాఫ్ట్‌వేర్ ల్యాబ్స్ ఇండియా (పి) లిమిటెడ్ కంపెనీలో 2020 ఫిబ్రవరి 1 నుంచి ఆశుతోష్ నిగమ్ సీనియర్ మేనేజర్ రీసెర్చ్ సైంటిస్ట్‌గా పనిచేస్తున్నాడు.కాగా, 2025 అక్టోబర్ 11న ఆశుతోష్ నిగమ్ కంపెనీకి చెందిన సాఫ్ట్‌వేర్‌తో పాటు సోర్స్ కోడ్?ను వ్యక్తిగత ఇమెయిల్ ఖాతా నుంచి బయటకు ట్రాన్స్‌ఫర్ చేసినట్లు ఆ సంస్థ ఆరోపించింది. అంతర్గత దర్యాప్తు, ఫుటేజ్, నివేదికలతో అతడ్ని నిలదీయగా సోర్స్ కోడ్?ను దొంగిలించినట్లు అంగీకరించాడని తెలిసింది. దీంతో గత ఏడాది డిసెంబర్ 3న ఉద్యోగం నుంచి తొలగించినట్లు పేర్కొంది.మరోవైపు టెకీ ఆశుతోష్ నిగమ్ చోరీ చేసిన సాఫ్ట్‌వేర్, సోర్స్ కోడ్? విలువ 8,000,000 యూరోలు (సుమారు రూ.87 కోట్లు) అని ఆ ఐటీ సంస్థ తెలిపింది. దీని వల్ల కంపెనీ మేధో సంపత్తి హక్కులకు భంగం కలగడమే కాకుండా, కంపెనీకి తీవ్రమైన వ్యాపార నష్టం, హాని జరిగినట్లు ఆరోపించింది. జనవరి 23న వైట్‌ఫీల్డ్ సీఈఎన్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో ఆశుతోష్ నిగమ్‌పై ఐటీ చట్టంలోని సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# అజిత్ పవార్ మహారాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేశారు



**ఢిల్లీ, జనవరి 28 :** మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతిపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మరణించారని తెలిపారు. రాష్ట్రంలో విషాద వాతావరణం నెలకుందని పేర్కొన్నారు. పవార్ లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం తీరని లోటని చెప్పుకొచ్చారు. వ్యక్తిగత జీవితంలో ఆయన తనకు మంచి స్నేహితుడని ప్రస్తావించారు. మహారాష్ట్ర అభివృద్ధికి ఆయన కృషి చేస్తున్న తరుణంలో ఆయన అకాల మరణం తీరని లోటని తెలిపారు.పవార్ కుటుంబానికి తాము అండగా ఉంటామని అన్నారు. మరి కాసేపట్లో బారామతి మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్, డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ షిండే వెళ్లనున్నారు.అజిత్ పవార్ గొప్ప వ్యక్తి: ఆశిష్ శెలర్మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్? మృతిపై మహారాష్ట్ర మంత్రి, బీజేపీ తెలంగాణ ఇన్‌చార్జ్ ఆశిష్ షెలార్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అజిత్ పవార్? సేవలను కొనియాడారు. అనంతరం మీడియాతో ఆశిష్ షెలార్ మాట్లాడారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవర్ గొప్ప వ్యక్తి అని చెప్పుకొచ్చారు. రాజకీయాల్లో అంచెలఅంచెలుగా ఎదిగారని తెలిపారు. అలాంటి వ్యక్తి అకస్మాత్తుగా హఠాన్మరణం చెందడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.ఆయన నీతి నిజాయితీ కలిగిన వ్యక్తి అని కీర్తించారు. కరోనా సంమయంలో అజిత్ పవార్ చేసిన సేవలు మరువలేనివని ప్రశంసించారు. మహారాష్ట్ర రాజకీయాల్లో అజిత్ పవార్ ప్రత్యేకమైన ముద్ర వేశారని తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 6గంటల నుంచే ఆయన ప్రజల కోసం అందుబాటులో ఉండే వారని ప్రశంసించారు. ప్రధాని మోదీకి అత్యంత సన్నిహితుడిగా అజిత్ పవార్ ఉన్నారని తెలిపారు. అజిత్ పవర్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు. ఆ పరమేశ్వరుడు ఆయన కుటుంబ సభ్యులకు అండగా ఉండి ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నానని ఆశిష్ షెలార్ పేర్కొన్నారు.

# మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , అజిత్ పవార్ వర్గం ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ ప్రయాణిస్తున్న



**మహారాష్ట్ర :** విమానం కూలిపోయిన ఘటనపై డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ స్పందించింది. ల్యాండింగ్ సమయంలో రన్‌వేను గుర్తించడంలో పైలట్లకు ఇబ్బందులు ఎదురైనట్లు పేర్కొన్నది.మొదటిసారి రన్‌వేపై విమానం ల్యాండింగ్‌కు పైలట్ ప్రయత్నించారని, కానీ సరిగ్గా కనిపించకపోవడంతో గాల్లోనే చక్కర్లు కొట్టారని డీజీసీఏ తెలిపింది. రెండోసారి ల్యాండింగ్?కు ప్రయత్నించే ముందు గో అరౌండ్ పాటించడాన్ని బట్టి రన్‌వే సరిగ్గా కనిపించలేదనే విషయం స్పష్టమవుతోందని పేర్కొన్నది. ల్యాండింగ్? సమయంలో పైలట్ల నుంచి ఆపదలో ఉన్నామని తెలియజేసే ఎలాంటి మేడే కాల్స్ రాలేదని డీజీసీఏ విషయం వెల్లడించింది.కాగా మహారాష్ట్రలోని బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్?తో పాటు మరో నలుగురు మృతిచెందారు.

# అజిత్ పవార్ మృతిలో కుట్రకోణం మమత సంచలన వ్యాఖ్యలు



**కోల్‌కతా:** విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్‌పవార్ ప్రాణాలు కోల్పోయిన ఘటనపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. అజిత్ మృతిలో కుట్రకోణం ఉందనే అనుమానం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం దేశంలో రాజకీయ నాయకుల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.అజిత్ మృతి చెందిన వార్త తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని మీడియాతో మాట్లాడుతూ మమతా బెనర్జీ అన్నారు. బీజేపీని వీడాలని ఆయన ఆలోచిస్తున్నారని ఇటీవల జరిగిన ప్రచారాన్ని ప్రస్తావిస్తూ, రాజకీయ నాయకులకు సైతం భద్రత లేకుండా పోతోందన్నారు. ఈ ఘటన అనేక ప్రశ్నలకు తావిస్తోందన్నారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో మాత్రమే దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. అత్యున్నత న్యాయస్థానం మీద మాత్రమే తమకు నమ్మకం ఉందని, మరో ఇతర దర్యాప్తు సంస్థలపైన విశ్వాసం లేదని, దర్యాప్తు సంస్థలు తమ స్వేచ్ఛ కోల్పోయాయని ఆరోపించారు.కాగా, బారామతి విమాన ప్రమాదంపై విచారణ జరిపించాలని పలువురు రాజకీయ నేతలు సైతం డిమాండ్ చేశారు. అజిత్ పవార్ మృతికి సంతాపం తెలుపుతూ ఇందుకు దారితీసిన ప్రమాద ఘటనపై పారదర్శకమైన దర్యాప్తు జరపాలని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్, వంచిత్ బహుజన్ అఘాడి నేత ప్రకాష్ అంబేద్కర్ తదితరులు కోరారు.

# యూజీసీ కొత్త రూల్స్‌పై రగడ- జనరల్ కేటగిరీ విద్యార్థుల నిరసనలు

**బిహార్ :** రూల్స్‌లో ఏముందిఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వ భావనను పెంపొందించేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) రూపొందించిన కొత్త రూల్‌పై మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. ఈ నిబంధనలను వ్యతిరేకిస్తూ బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, బంగాల్ సహా పలు రాష్ట్రాల్లో జనరల్ కేటగిరీల విద్యార్థులు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జనరల్ కేటగిరీల విద్యార్థులను అభద్రతా భావానికి గురిచేసేలా ఈ రూల్స్ ఉన్నాయని నిరసనకారులు ఆరోపిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థుల్లాగే ఓబీసీ స్టూడెంట్స్?కు కూడా వివక్ష నుంచి రక్షణ కల్పించేలా నిబంధనల్లో సవరణలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇంతకీ యూజీసీ ఇప్పుడు కొత్త రూల్స్?ను ఎందుకు తెచ్చింది ఆ నిబంధనల్లో ఏయే అంశాలను ప్రస్తావించారు జనరల్ కేటగిరీల విద్యార్థులు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు రాజకీయ నేతలు, విద్యావేత్తలు, విద్యార్థులు ఏమంటున్నారు? ఈ కథనంలో చూద్దాం.రూల్స్ కఠినతరం : యూజీసీ నోటిఫికేషన్‌సమానత్వ భావనను పెంపొందించే నిబంధనలను దేశంలోని ఉన్నత విద్యా సంస్థల్లో అమలు చేయడం ఇదే తొలిసారేం కాదు. ఇంతకుముందు వరకు '2012 యూజీసీ ఫ్రేమ్ వర్క్'లోని రూల్స్‌ను అన్ని యూనివర్సిటీలు, కాలేజీలు అమలుచేసేవి. అయితే తాజాగా ఈ నిబంధనలను యూజీసీ కఠినతరం చేసింది. ఉన్నత విద్యాసంస్థల్లో సమానత్వాన్ని పెంపొందించే రూల్స్‌లో ఈ మేరకు పలు కీలక సవరణలు చేసి, 2026 జనవరి 13న అధికారిక నోటిఫికేషన్?ను విడుదల చేసింది. వర్సిటీలు, కాలేజీల పరిధిలో కులపరమైన వివక్ష చూపడాన్ని నిలువరించడం, అందరికీ సమాన అవకాశాలను కల్పించడం దీని ప్రధాన లక్ష్యమని యూజీసీ వెల్లడించింది. 2012 యూజీసీ ఫ్రేమ్?వర్క్ స్థానంలో కొత్త రూల్స్?ను అమల్లోకి తెచ్చామని తెలిపింది.

# అజిత్ పవార్ విమాన ప్రమాదానికి కారణం ఇదే కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన



**మహారాష్ట్ర :** ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ విమాన ప్రమాద మృతిపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన మహారాష్ట్రకు పూడ్చలేని నష్టమని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రమాదంపై కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా.. జవాబుదారీతనంతో దర్యాప్తు జరిపిస్తుందని రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు. మహారాష్ట్ర గవర్నర్ ఆచార్య దేవవ్రత్, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, పౌర విమానయాన శాఖ, డీజీసీఏ అధికారులతో కలిసి ప్రమాదం జరిగిన స్థలానికి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు బయలుదేరారు.ప్రాథమిక సమాచారం ప్రకారం.. బుధవారం ఉదయం 8:48 గంటలకు బారామతి విమానాశ్రయం వద్ద విమానం ల్యాండింగ్ అయ్యే సమయంలో వెలుతురు (దృశ్యమానత) చాలా తక్కువగా ఉందని.. ఇదే విమానం ప్రమాదానికి గురి కావడానికి ప్రధాన కారణంగా కనిపిస్తోందని కేంద్రమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆ విమాన పైలట్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) మధ్య జరిగిన సంభాషణను.. విమానం కూలిపోయే ముందు జరిగిన క్రమాన్ని ఆయన వివరించారు.మొదటి ప్రయత్నంలో భాగంగా విమానం బారామతి ఎయిర్‌పోర్టులో దిగడానికి ముందుగా రన్‌వే కనిపిస్తుందా అని పైలట్?ను ఏటీసీ అడిగిందని.. అయితే రన్‌వే కనిపించడం లేదని పైలట్ సమాధానం ఇవ్వడంతో. గో అరౌంట్ కాల్ వచ్చినట్లు తెలిపారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com